# నవభూమి హైదరాబాద్

08 మార్చి ,2025 శనివారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in




# హిందీభాషను బలవంతంగా రుద్దొద్దు

- దేశంలో రెండోస్థానంలో ఉన్న తెలుగుకు ప్రాధాన్యమేదీ?
- ప్రధానిగా మోదీని గౌరవిస్తా.. రాజకీయంగా విభేదిస్తా
- ఉచితాలు పంచడంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి
- ఒలింపిక్స్‌కు అహ్మదాబాద్ కంటే హైదరాబాద్ ఉత్తమం
- ఇండియా టుడే కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిన దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోం దని, ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్రం ఆదేశాల మేరకు కుటుంబ నియంత్రణను తాము సమగ్రంగా అమలు చేసినందుకు మూల్యం చెల్లించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. పునర్విభజనతో దక్షిణాది మాత్రమే కాకుండా పంజాబ్ వంటి రాష్ట్రాలు కూడా నష్టపోతాయని, రాజస్థాన్, బిహార్, యూపీ వంటి బీమారు రాష్ట్రాలు ఎక్కువ ప్రయోజనాలు పొందుతాయని తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు. దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకే పునర్విభజన చేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రో రేటా ప్రకారం చేసినా ఇదే పరిస్థితి నెలకొంటుందని వివరించారు. "ఉదాహరణకు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం 80 సీట్లు ఉన్నాయి. ప్రో రేటా ప్రకారం 50 శాతం సీట్లు పెంచాలని అనుకుంటే అక్కడ 120కి పెరుగుతాయి. అదే సమయంలో, తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లున్నాయి. అక్కడ 50 శాతం చొప్పున పెంచితే 60 సీట్లు అవుతాయి. ప్రస్తుతం ఆ రెండు రాష్ట్రాల్లోని అసెంబ్లీ సీట్ల మధ్య తేడా 40 మాత్రమే. కానీ, ప్రో రేటా ప్రకారం సీట్లను పెంచితే ఈ తేడా ఏకంగా 60కి చేరుతుంది. ఒక్క రాష్ట్రంలోనే ఇంత తేడా ఉంటే.. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. దక్షిణాదిలో ప్రస్తుతం 126 లోక్‌సభ సీట్లు ఉన్నాయని, ఇక్కడ 50 శాతం పెంచితే గరిష్ఠంగా 62 పెరుగుతాయని.. మొత్తంమీద 185 సీట్లకు దాటదని వివరించారు. దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని, మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినా ఆ పార్టీకి వచ్చిన 240 సీట్లలో ఇక్కడ గెలిచింది కేవలం 29 సీట్లు మాత్రమేనని గుర్తు చేశారు. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని ఆరోపించారు. అందరికీ మంచి జరగాలని ఉంటే అఖిలపక్ష సమావేశాన్ని ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు. ప్రభుత్వపరమైన నిర్ణయాన్ని అధికారులపై ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. పునర్విభజనపై అన్ని రాజకీయ పార్టీలను పిలిచి చర్చించాలని డిమాండ్ చేశారు. కుటుంబ నియంత్రణ విధానానికి ముందు 1971 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతున్నారుగా అని ప్రశ్నించగా.. "30ఏళ్ల తర్వాత పునర్విభజన చేపట్టమనండి. అప్పుడు దక్షిణాది సత్తా ఆధారంగా సంఖ్య పెరుగుతుంది. అప్పుడు మా నియోజకవర్గాలూ పెరుగుతాయి" అంటూ నవ్వులు పూయించారు. హిందీ ఈ దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష మాత్రమేనని, అది జాతీయ భాష కానేకాదని రేవంత్ చెప్పారు. హిందీని బలవంతంగా రుద్దాల్సిన అవసరం లేదని, ఎవరైనా ఏ భాషనైనా నేర్చుకునే అవకాశం కల్పించాలని సూచించారు. "హిందీ తర్వాత అత్యధికంగా తెలుగు, బెంగాలీ భాషలు మాట్లాడే వారున్నారు. మరి, తెలుగుకు ఎంతమేర ప్రాధాన్యం ఇస్తున్నారు? సివిల్స్ పరీక్షల్లో తెలుగు ఎందుకు లేదు!?" అని ప్రశ్నించారు.

సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగించి, వారిని బలహీనపరిచి ఎన్నికల్లో బీజేపీ గెలుస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. విద్యార్థి, యువజన, మహిళ తదితర సంఘాలు కాంగ్రెసకు అనుబంధ సంస్థలైతే.. ఈడీ, సీబీఐ, ఐటీలు బీజేపీకి అనుబంధ సంస్థలని ఎద్దేవా చేశారు. నార్కోటిక్స్, ఐటీ, సీబీఐ, ఈడీ సంస్థలను రేవంత్ రెడ్డి 'నైస్'గా అభివర్ణించారు. ప్రత్యర్థులను ఐస్ చేసేందుకు నైస్‌ను ప్రయోగిస్తున్నారని అన్నారు.

ప్రధాని మోదీది టెస్టు మ్యాచ్ అని, తనది 20 - 20 మ్యాచ్ అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. "గుజరాత్ నమూనాకు కాలం చెల్లింది. ఇప్పుడిక తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శం. తెలంగాణ నమూనా ముందు గుజరాత్ నమూనా ఎందుకూ పనికి రాదు. గుజరాత్‌కు మోదీ బ్రాండ్ అంబాసిడర్ అయితే, తెలంగాణకు నేనే బ్రాండ్ అంబాసిడర్" అని అన్నారు. గిఫ్ట్ సిటీ పేరుతో కేవలం గుజరాత్‌నే అభివృద్ధి చేయాలని మోదీ అనుకుంటున్నారని, అక్కడ కల్పించిన రాయితీలను ఇతర రాష్ట్రాల్లో ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో విదేశీ పెట్టుబడులకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదన్నారు. అన్ని పెట్టుబడులు గుజరాత్‌కే తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు అహ్మదాబాద్‌లో ఎక్కడున్నాయని నిలదీశారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని ప్రారంభించామని, అది ఐదేళ్లలో ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా రూపుదిద్దుకుంటుందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి పలానా వ్యక్తి కారణమంటే తాను అంగీకరించబోనని, బ్రిటిష్ వారు, కులీ కుతుబ్ షా, నిజాం నుంచి మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి ఇలా ప్రతి ఒక్కరూ హైదరాబాద్ అభివృద్ధికి కారణమయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీలకు కాంగ్రెస్ పార్టీయే రిజర్వేషన్లు కల్పించిందని, ఇప్పుడు ఓబీసీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని తాము భావిస్తున్నామని తెలిపారు. వాళ్ల డిమాండ్ సరైనప్పుడు ఇవ్వడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. ప్రతి మత విశ్వాసాన్ని తాము గౌరవిస్తున్నామని, తిరుపతి వెళ్లే వారికి రాయితీలు ఇస్తున్నామని ఓ ప్రశ్నకు జవాబిచ్చారు. "దేశ ప్రధానిగా మోదీకి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తా. తెలంగాణకు సీఎంగా రాష్ట్రానికి కావాల్సినవి డిమాండ్ చేస్తా. అది నా హక్కు.. బాధ్యత. కాంగ్రెస్ ప్రతినిధిగా బీజేపీతో రాజకీయంగా విభేదిస్తా" అని అన్నారు. మోదీకి, తనకు మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని, మోదీని వ్యక్తిగా కాకుండా విధానపరంగానే తాను వ్యతిరేకిస్తున్నానని వివరించారు.

**ఉచితాలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి**

కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం రూ69 వేల కోట్లు మాత్రమే అప్పు ఉండేదని, పదేళ్లలో రూ. 6 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి ప్రజలపై భారం మోపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. అయినా, ప్రజలకు ఇచ్చిన హామీలను తాము నెరవేరుస్తున్నామని చెప్పారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించేలా

# బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు

- కాంగ్రెస్‌పై ప్రజల్లో పెరుగుతున్న విముఖత
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం
- ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో పార్టీ కీలక నేతలతో సమావేశం
- తెలంగాణ సమాజం గర్వించేలా రజతోత్సవ వేడుకలు
- ఏప్రిల్ 27న వరంగల్‌లో లక్షలాది మందితో బహిరంగ సభ



**సిద్దిపేట-నవభూమిబ్యూరో:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఆశపెట్టిన గ్యారెంటీలపై రాష్ట్ర ప్రజలు నిజానిజాలు తెలుసుకున్నారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఇప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో పార్టీ కీలక నేతలతో కేసీఆర్ సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా పని చేస్తుందని ఆరోపించారు.

బీఆర్ఎస్ పార్టీని పటిష్టం చేసుకుని దేశ రాజకీయాల్లో కీలకంగా నిలవాలని నేతలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని, పార్లమెంట్‌లో సరైన ప్రాతినిధ్యం లేకపోవడం వల్లే రాష్ట్ర హక్కులకు భంగం కలుగుతోందని కేసీఆర్ చెప్పారు. పార్టీలో యువత, మహిళల భాగస్వామ్యం పెంచాల్సిన అవసరం ఉందని, వరంగల్‌లో భారీ బహిరంగ సభ తర్వాత పార్టీని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర సాయి వరకూ బలపర్చాలని సూచించారు. నూతన కమిటీలతో ప్రతినిధుల సభ ఏర్పాటు చేయాలని, బహిరంగ సభ కోసం త్వరలోనే నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించాలని చెప్పుకొచ్చారు.

కాగా, బీఆర్ఎస్ ప్లీనరీ మీటింగ్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక, పార్టీ బహిరంగ సభపై బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చలు జరిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించేలా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు నిర్వహించాలని చెప్పారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు ప్రతి జిల్లాలోనూ సన్నాహక సమావేశాలు నిర్వహించి కార్యకర్తలను వరంగల్ సమావేశానికి తరలించాలని చెప్పారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కంకణ బద్ధులై మరింతగా పోరాడుతామని నేతలతో అన్నారు.

బీఆర్ఎస్ తెలంగాణ సమాజ రాజకీయ అస్తిత్వ పార్టీ అని, రాష్ట్ర ప్రజల గుండెల్లో నెలువై ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రానికి రక్షణ కవచం బీఆర్ఎస్ అని, దాని రజతోత్సవ వేడుకల్లో తెలంగాణ సమాజమంతా భాగస్వాములే అని చెప్పుకొచ్చారు. తెలంగాణ సమాజం గర్వించేలా రజతోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ చెప్పారు. మరోవైపు ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతానని పార్టీ నేతల దగ్గర కేసీఆర్ అన్నట్లు తెలుస్తోంది.

## మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం

2

# ప్రత్యేక 'విద్యా బడ్జెట్' ప్రవేశపెట్టాలి

## విద్యార్థి సేన డిమాండ్.టికే శివప్రసాద్




హైదరాబాద్ - మార్చి 7 (నవభూమి ప్రతినిధి):-ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు టికే శివప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల పోరాటాలు, త్యాగాల పునాదుల మీద నిర్మించబడిన ఈ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతుంది. ప్రభుత్వాలు మారినా. పాలకులుమారినవిద్యావ్యవస్థలో ఉన్న సమస్యలు అలానే ఉన్నాయి.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో కూడా కనీస సౌకర్యాల కోసం విద్యార్థులు, అధ్యాపకులు పడిగాపులు కాయాల్సివస్తోంది.. ప్రజలకు అవసరంలేని, అభివృద్ధికి పనికిరాని పథకాలకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వాలు విద్యార్థులు, మేధావులు అడుగుతున్న విద్యారంగానికి మాత్రం నిధులు కేటాయించక నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారు.. ఈ నెల 12 నుండి ప్రారంభంకానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేక విద్యా బడ్జెట్ ప్రవేశపెట్టి, మొత్తం బడ్జెట్లో విద్యారంగానికి 30 నిధులు కేటాయించాలని విద్యార్థి సేన డిమాండ్ చేస్తుంది

# హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



కుత్బుల్లాపూర్ - మార్చి 7:(నవభూమి ప్రతినిధి)హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో చింతల్ డివిజన్, నెహ్రూ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంహెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ ప్రభుత్వ పాఠశాలలోని మహిళాఉపాధ్యాయురాళ్లకు సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ బృందం సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారి జె. జెమిని కుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం రోజుమహిళఉపాధ్యాయులను సన్మానిస్తున్న సొసైటీ వారిని అభినందించారు. కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఏం ఎల్ ఓ రమేష్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, సొసైటీ కోశాధికారి మైసా దేవి, సభ్యులు సాజిత్, అమర్, విద్యార్థి నాయకులు సాయి కుమార్ పంతుల,దాత ఏ ఏం ఎస్ స్కూల్ సైయేద్ ఇమ్రాన్ ఉపాధ్యాయ బృందం నాగమణి, రాజమణి విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం



మలక్‌పేట-నవభూమి ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తీగల కృష్ణారెడ్డి మనవడు కనిష్క్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాల య్యాడు. హైదరాబాద్ నగర శివార్లలోని గొల్లపల్లి కలాన్ వద్ద అవుటర్ రింగ్ రోడ్డుపై కనిష్క్ రెడ్డి ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన కనిష్క్ రెడ్డిని అటుగా వెళుతున్న వారు ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమించి కనిష్క్ రెడ్డి మృతి చెందాడు. కనిష్క్ రెడ్డి మరణంతో అతడి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కనిష్క్ రెడ్డి తల్లి తీగల సునరిత రెడ్డి మూసారాం బాగ్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ

# సమాజంలో తమ ప్రతిభను నిరూపించుకోవాలి

■ శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం



కూకట్ పల్లి, మార్చి 07, (నవభూమి ప్రతినిధి) : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో తమ ప్రతిభను నిరూపించుకోవాలని శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, ప్రతి మహిళా ముందుకు వచ్చి తన ప్రతిభను ప్రదర్శించి, తన అభిరుచులు, సిద్ధాంతాలు, నైపుణ్యాల్లో తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలన్నారు. మహిళలు కృషి, పట్టుదల, ప్రతిభతో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. అభివృద్ధి చెందాల్సిన సమయం, అంతేకాదు మహిళలు ధైర్యంగా, బలంగా ఉండి ఒకరినొకరు ప్రోత్సహిస్తూ, మద్దతుగా నిలవాలన్నారు. మనమందరం పరస్పరం ఉత్తేజాన్ని పొందుతూ, కలిసికట్టుగా ఎదగాలని మనసారా కోరుకుంటూ.. సమస్త మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజెపి అగ్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన భానుకా నర్మద మల్లికార్జున్





కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, మార్చ్ 7:-కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలిగా నియామకం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర మంత్రులు సహకరించిన ప్రతి ఒక్కరికి కంటోన్మెంట్ బోర్డ్ పాలకమండలి సివిల్ నామినేటెడ్ సభ్యురాలుగా ఎంపికైన భానుకా నర్మద మల్లికార్జున్ కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, దేశ రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, తెలంగాణ బిజెపి పార్టీ అధ్యక్షులు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి , కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ , రాజ్యసభ సభ్యులు కే లక్ష్మణ్ , మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భానుక నర్మద మల్లికార్జున్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ 6 వ వార్డు నుండి 2008 లో బోర్డు సభ్యులుగా గెలిచారు . 2010 లో కంటోన్మెంట్ బోర్డ్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్గా ఎంపికయ్యారు , కంటోన్మెంట్ బోర్డులో మారిన రాజకీయాల దృశ్య 2011 కంటోన్మెంట్ బోర్డ్ మహిళా వైస్ చైర్మన్గా ఎంపికయ్యారు . 2011 నుండి 2013 మూడు సంవత్సరాలు పాటు వైస్ చైర్మన్గా కొనసాగారు. సుమారు గత నాలుగు సంవత్సరాలుగా బిజెపికి చెందిన జే రామకృష్ణ కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యునిగా కొనసాగుతున్నారు. తాజా రాజకీయ సమీకరణలో భాగంగా కంటోన్మెంట్ సీనియర్ నాయకుడైన భానుక మల్లికార్జున్ సతీమణి భానుక నర్మదకు కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలుగా అవకాశం వచ్చింది . భానుక నర్మద మల్లికార్జున్ ఎంపిక పట్ల నాయకులు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది భానుక నర్మద మల్లి కార్జున్ కు మహిళా సంఘాలు కాలనీవాసులు అభినందనలతో ముంచెత్తుతున్నారు

# మన ఆలోచన ఆధ్వర్యంలో బిసి మహిళా దినోత్సవం

■ మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు





ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :-వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళలను, వారి సేవలను గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగింది. వేదిక మీదికి ఆహ్వానించిన వారు, జి రమ సభ అధ్యక్షురాలుగా గునుగంటి లలిత కటకం నర్సింగరావు మాట్లాడుతూ మహిళలకు 33% రిజర్వేషన్ రాజకీయంగా పొందడం కోసం మన ఆలోచన ఆధ్వర్యంలో చైతన్య పరచడమే మన ఆలోచన ముఖ్య ఉద్దేశం బీసీలలో ఉన్న అన్ని కులాల వారిని ఏకం చేయడమే నా ముఖ్య ఉద్దేశం ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా 50 శాతం ఉన్న మహిళలు ఇంకా రాణించాల్సింది ఎంతో ఉంది అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కొమ్ము ఉమాదేవి యాదవ్ (రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్) స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ యాదవ్ , మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీ ప్రసన్న గౌడ్ దాసోజు లలిత (రచయిత), సుజాత నాయుడు, పన్యాల మమతా గౌడ్ , కటకం సుప్రియ , పసికంఠం హేమలత , పట్నాల సావిత్రి , లక్ష్మీ ప్రసాద్ నాంపల్లి సుజాత (రచయిత్రి) , శ్యామల ఉపేంద్ర యాదవ్ , శ్రీమతి శారద గౌడ్ (అడ్వకేట్) రేణుక (వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి), రమాదేవి (సింగర్) డా" కాకునూరు జ్యోతి , ఎం. స్వరూప , మన ఆలోచన పెద్దలు గడ్డం నరసింహ దొంత ఆనందం , గుండ్ల ఆంజనేయులు గౌడ్ పూస నరసింహ గంగపుత్ర , సోషల్ జస్టిస్ పార్టీ అధికార ప్రతినిధి వేముల కొండల గౌడ్ దశరథ సాగర్ వేముల రమేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది. మహిళా సంఘం నాయకురాలు, వివిధ పార్టీలకు చెందిన మహిళా కార్యకర్తలు, నాయకురాలు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# జగద్గిరిగుట్ట డివిజన్ మరింత అభివృద్ధి పరుస్తా: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**కుత్బుల్లాపూర్- మార్చి 7:(నవభూమి ప్రతినిధి)-** జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్ పురి కాలనీలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 30 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... మౌలిక వసతుల కల్పనలో భాగంగా డివిజన్ పరిధిలో మిగిలిపోయి ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవమ్మ బస్తీ అధ్యక్షులు రుద్ర అశోక్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్, మహేందర్, జయకృష్ణ, సంజయ్ పురి కాలనీ అధ్యక్షులు జి.అరుణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు హరి శర్మ, షౌకత్ పాషా, కాలనీవాసులు శ్రీను, మల్లేష్ గౌడ్, దామోదర్, వెంకటేష్ తదితరులు







## వివాహ వార్షికోత్సవ వేడుక





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి** 07:03:25 రోజున చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ అమల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న చంపాపేట్ టిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఊరుకొండ రమాదేవి కర్మన్ఘాట్ ఆంజనేయస్వామి మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి శాలువాతో సత్కరించారు నర్మదా మొదలగువారు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు

# మహిళా సాధికారతతో దేశాభివృద్ధి సాధ్యం

■ **బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ - మార్చి 7:(నవభూమి ప్రతినిధి)**నిజాంపేట్ లోని సప్తపది గార్డెన్స్ లో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, ఇంట్లో ఒక పురుషుడు చదువుకుంటే ఆ ఇల్లు మాత్రమే అభివృద్ధి చెందుతుందని, అదే ఒక మహిళ చదువు ఆ కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి దోహదపడుతుందని, మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించినపుడే దేశాభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధన్ రాజ్ యాదవ్, గాజుల సుజాత, విజయలక్ష్మీ, నాయకులు సాంబశివా రెడ్డి, ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చలసాని భారతి, శ్రీలత, పద్మ, సుజాత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.










# మరకత గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 7:** అల్వాల్ కానాజిగూడ లోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కనాజీ గూడ లో ప్రపంచంలో అరుదైన అత్యంత విశిష్టమైన మరకతము లో మలచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి శుభ శుక్రవారం సువర్ణ పుష్పార్చన గావించిన డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి ఈ పూజలో పాల్గొన్న వారికి లక్ష్మీ కటాక్షం పూర్వజన్మ పాప నివృత్తి జరుగుతుందని ఆయన చెప్పారు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు అందరూ అందుకున్నారు అల్వాల్ శ్రీ మహాలక్ష్మి దేవాలయం లో కొనసాగుతున్న వార్షిక పూజలు శ్రీ మహాలక్ష్మి దేవాలయం టెంపుల్ అల్వాల్ ఐదవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల లో ఆఖరి రోజు శుక్రవారం సుప్రభాత సేవ మూలమూర్తులకు విశేష అభిషేకాలు, అలంకరణ, చివరి రోజు శుక్రవారం శ్రీలక్ష్మి మూల మంత్ర హెూమం, మహా పూర్ణాహుతి, సంప్రోక్షణ తదనంతరము మహా అన్న ప్రసాద వితరణ జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సూర్య ప్రకాశ్ రెడ్డి , సుధాకర్ సుబ్రహ్మణ్యం కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. కల్వర్టు పనులు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు డివిజన్ వెంకటాపురం లోని కనాజిగూడ పెట్రోల్ పంపు లోటస్ పాండ్ కల్వర్టు పనుల ను మైనంపల్లి ఆదేశానుసారం 135 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు టీవీ భాస్కర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి ప్రారంభ పనులను పర్యవేక్షించారు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న కల్వర్టు పనులు ప్రారంభించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తొలిగిపోతాయని మురుగు నీరు సాఫీగా వెళ్ళిపోవడం జరుగుతుందని తెలియపరిచారు వీలైనంత తొందరలో పనులు పూర్తి చేసి ట్రాఫిక్ ఇబ్బందులు కలవకుండా చూస్తామని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో కిట్టు మల్లెల శివ సాయికుమార్ రఘునాథ్ జనార్ధన్ కేబుల్ శేఖర్ నందకుమార్ సత్యం పద్మ లక్ష్మి జ్యోతి కార్యకర్తలు పాల్గొన్నారు యువతికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకుడు దేశమంత రెడ్డి మచ్చ బొల్లారం హరిజన బస్తికి చెందిన నిరుపేద 25 సంవత్సరముల అవివాహ యువకుడు అనిల్ అకస్మాత్తుగా చనిపోయిన విషయం తెలుసుకొని సుదర్శన్ సహకారంతో దహన సంస్కారుల కోసం 11 వేల రూపాయలు అందజేసిన మాజీ రైతు సహకార సేవా సంఘం అధ్యక్షుడు సంఘకర్త తోట దేశమంత రెడ్డి ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు ఏ ప్పుడు ఉంటాయని ఆయన తెలియపరిచారు









# బాల మల్లేష్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**కంటోన్మెంట్ , నవ భూమి ప్రతినిధి, మార్చ్ 6:** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం బాల మల్లేష్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ చెప్పారు . భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి యాప్రాల్లోని ఎన్ బాల మల్లేష్ కుటుంబాన్ని పరమాసించారు. జాతీయ నాయకులు నారాయణ బాల మల్లేష్ అతను చేసినటువంటి పోరాటాలు వారి నిరంతరం పార్టీ పోరాటాలు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాటం చేసినటువంటి వ్యక్తి బాల మల్లేష్ అని కొని యాడా రు. విద్యార్థి దశనుండే ఎస్ఎఫ్ఐ లో పనిచేశారని నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేసిన నాయకుడు బాల మల్లేషని చెప్పారు. అతని మరణం వృధా కాదు అని అన్నారు తన కుటుంబానికి అండగా ఉంటానని ఓదార్పు పరిచారు. ఇంటికి వచ్చి ధైర్యంగా ఉండమని చెప్పారు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డీజే సాయిల్ గౌడ్ సీనియర్ నాయకులు సిహెచ్ దశరథ్ అల్వాల్ మండల కార్యదర్శి కే సహదేవ్ డి జంగయ్య కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఓల్డ్ అల్వాల్లో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి , మార్చ్ 7:-** అల్వాల్ పట్టణంలోని మంగాపురం కాలనీలోని ఫుట్ బాల్ గ్రౌండ్ లో శుక్రవారం అక్స్ ఫార్డ్ స్కూల్ వారి ఆక్స్ ఫర్డ్ 26వ ఫ్యామిలీ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి వెంకట్ రెడ్డి, గౌరవ అతిథిగా అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, రెయిన్బో హాస్పిటల్ డాక్టర్ రూపా కుచనా, సన్నీ కుమార్ లు హాజరయ్యారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో చూపరులను అలరించారు. జంటనగరాల్లో 6 బ్రాంచిల నుండి విద్యార్థులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి, విజయ్ భాస్కర్, రీజనల్ ఇంచార్జి ఆరోగ్య రెడ్డి, అల్వాల్ ప్రిన్సిపల్ స్వాతి, ముంతాజ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.





# అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు

- ■ అంతా నా ఇష్టం.. అంటున్న అక్రమ నిర్మాణ యజమాని
- ■ రాత్రికి రాత్రి అక్రమ షెడ్లు నిర్మాణాలకు కేరాఫ్ నాగారం మున్సిపల్
- ■ టౌన్ ప్లానింగ్ అధికారులకే విస్తుబోయేలా అక్రమ షెడ్లు నిర్మాణాలు
- ■ తమకున్న అండదండలు.. ఆపై ఇష్టారీతులో అక్రమ షెడ్లు నిర్మాణాలు

**నాగారం,మార్చి7,(నవభూమి న్యూస్):**-కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి 7వ వార్డు సాయి శ్రీనివాస నగర్ కాలనీ లో అక్రమ షెడ్లు నిర్మాణాలు.. అక్రమ నిర్మాణాలకు పెట్టింది పేరు నాగారం మున్సిపల్ లోని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలియకుండా తమ ఇష్టానుసారంగా అక్రమ షెడ్లు నిర్మాణాలు చేస్తున్న ఒక నిర్మాణదారుడు.. ఐతే వివరాల్లోకి వెళ్తే నాగారం మున్సిపల్ పరిధి 7వ వార్డు సాయి శ్రీనివాస నగర్ కాలనీ లో రాత్రికి రాత్రి ఏలాంటి అనుమతి లేకుండా తన మంత్రదండంతో అక్రమ షెడ్లు నిర్మాణాలు జరుగుతున్నా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నరా.. లేక సెలవుల రోజుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారా..? దీనిపై నాగారం మున్సిపల్





టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ అక్రమ షెడ్లు నిర్మాణాల పై వెంటనే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదనీ స్థానిక ప్రజలు, నాయకులు హెచ్చరిస్తున్నారు.

# లార్వా నిర్మూలనకు డ్రోన్ సాయంతో పిచికారీ





**కాప్రా,మార్చి 7,(నవభూమి న్యూస్):** కాప్రా డివిజన్ పరిధిలో పెద్ద మొత్తంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి అందులో మస్కిటో లార్వా వృద్ధి చెందకుండా డ్రోన్ సహాయంతో పిచికారి చేయడంతో పాటు మురుగునీరు నిల్వలో ఆయిల్ బాల్స్ ను శుక్రవారం వేయించడం జరిగింది.సాకేత్ కాలనీలోని పార్క్ రెసిడెన్సి తోపాటు గోకుల్ రెసిడెన్సి అపార్ట్ మెంట్ పక్కన గల మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతంలో (సుమారు ఎకరం ప్రాంతంలో),కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దోమ లార్వా నిర్మూలనలో భాగంగా జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ జగన్,కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటామాలజిస్ట్ డి. రమేష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ ఆయిల్ బాల్స్ వల్ల ఆయిల్ మొత్తం నీటి పైన ఒక పొరా లాగా ఏర్పడి నీటిలో గల లార్వాకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందన్నారు.ఆక్సిజన్ అందకపోవడంతో లార్వా చనిపోతుందన్నారు.దీనివల్ల దోమల బెడద తగ్గి,దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల బారిన పడకుండా ఉండ వచ్చునన్నారు.దీనితో పాటుగా డ్రోన్ సహాయంతో నీటి నిలువ ఉన్న మధ్య ప్రాంతం (మలేరియా సిబ్బంది వెళ్ల లేని ప్రదేశం)లో డ్రోన్ సహయంతో స్ప్రే చేసారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్,అపార్ట్ మెంట్ వాసులు వినోద్,ప్రసాద్, శ్రీనివాస్,బివి శర్మ,ఇంచార్జీ ఈఎఫ్ఏ అనిల్,ఎంటమాలజి సిబ్బంది పాల్గొని,దోమలపై వాటి వలన వ్యాపించి వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను చేపట్టారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

- ■ ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 7:**మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగినప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని మోటివేషనల్ స్పీకర్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్.వి. ఫౌండేషన్ సంయుక్తంగా చందానగర్ లోని హుడా కాలనీలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగిన ఉత్తమ ఉపాధ్యాయురాలు మేచినేని సుభాషిణికి ఆదర్శ మహిళ అవార్డును ప్రదానం చేశారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడు మోటూరి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సత్కార సభకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఆలపాటి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని, అందుకు ఆత్మస్థైర్యమే ఆయుధం కావాలని ఆయన అన్నారు. జీవితంలో పెను సవాళ్ళను ఎదుర్కొంటూ విజయం సాధించిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సినీ గాయకుడు రవి వర్మ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం



అంత సులువైన పని కాదని అందుకు ఆత్మవిశ్వాసం, ధైర్యం, అంకితభావం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కవులు వసీరా పత్తిపాక సురేందర్, శేరిలింగంపల్లి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా, కార్యవర్గ సభ్యురాలు సుమ చంద్ర, వనజ ప్రియ, వేణు, కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా: పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - మార్చి7:(నవభూమి ప్రతినిధి)**జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ - ఏ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... మౌలిక వసతుల కల్పనతోనే సమాగ్రాభివృద్ధి సాధ్యమని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో మాలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్, మహేందర్, జయకృష్ణ, షిర్డి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శశిధర్ ముదిరాజ్, కాలనీ వాసులు బాబు గౌడ్, విఠల్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, యాదిరెడ్డి, జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.







# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్, నవ భూమి ప్రతినిధి, మార్చి 7 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి చెక్కులను నూతన వధూ వరులు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ తెలిపారు. శుక్రవారం తిరుమలగిరిలోని ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 31 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రజా పాలనలో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరే లాగా చర్యలు తీసుకుంటామని అని చెప్పారు.



# కూకట్ పల్లి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలి

- మంత్రి దామోదర్ రాజనర్సింహకి శేరి సతీష్ రెడ్డి వినతి
- గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను పట్టించుకోలేదు
- రాబోయే రోజుల్లో లోకల్ బాడీ ఎలక్షన్లో అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది





**కూకట్‌పల్లి, మార్చి 07, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం శుక్రవారం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ కచ్చితంగా ఆస్పత్రి ఏర్పాటు గురించి తొందర్లోనే కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు మంచి శుభవార్త వింటారని హామీ ఇచ్చారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ప్రజల ఇబ్బందులను పట్టించుకోలేదని, అందుకే ప్రజలు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి, కాంగ్రెస్ పార్టీని గెలిపించి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారన్నారు. ఇదే విధంగా రాబోయే రోజుల్లో లోకల్ బాడీ ఎలక్షన్లో కూడా కచ్చితంగా అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని గంటా పదంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, మేకల మైకెల్, కోఆర్డినేటర్ తూము సంతోష్ కుమార్, దేవ సహాయం రవి, డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, కూకట్ పల్లి ఎస్సీ సెల్ బండిగ నరసింహ, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## మద్యం గంజాయి మత్తులో

# విద్యార్థులపై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలి

- జెఎన్‌టియు స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్





**కూకట్‌పల్లి, మార్చి 07, (నవభూమి ప్రతినిధి) :** మద్యం, గంజాయి మత్తులో సాధారణ విద్యార్థులపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, వారికి ఇచ్చిన అడ్మిషన్లను రద్దు చేయాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్ చేశారు. గురువారం రాత్రి మద్యం సేవించి అమాయకులైన ఇద్దరు మొదటి సంవత్సర విద్యార్థులను హాస్టల్ పరిసరాల్లోకి వచ్చి దాడి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ఎదుట 400 మంది విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్ నాయక్ మాట్లాడుతూ జెఎన్టియుహెచ్ విశ్వవిద్యాలయం నిజంగా ర్యాంకర్లకు, నూతన ఆవిష్కరణలకు కొలువై ఉండాల్సిందనీ.. అయితే ఈ మధ్యకాలంలో కొంతమంది డీటెయిన్డ్ అయిన విద్యార్థులు పనిగట్టుకుని, విద్యార్థుల ముసుగులో క్యాంపస్ లోకి ప్రవేశిస్తూ మద్యం సేవిస్తూ, గంజాయి సప్లై చేస్తూ విశ్వవిద్యాలయంలో విద్యా వాతావరణాన్ని చెడగొడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నిజంగా దుర్మార్గ కరమైన విషయం అని అన్నారు. విశ్వవిద్యాలయంలో వివిధ సందర్భాల్లో ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో కళాశాల ఫెస్టు, బతుకమ్మ ఉత్సవాలు, వినాయక చవితి ఉత్సవాలు, ఉట్టి కార్యక్రమం ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో పని గట్టుకుని మద్యం సేవించి విశ్వవిద్యాలయంలోకి వచ్చి గొడవలు సృష్టించి విద్యార్థులను భయాందోళనలకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇట్టి విషయమై విశ్వవిద్యాలయ ఉన్నత అధికారులకు పలు సందర్భాల్లో ఫిర్యాదులు చేసినప్పటికీ, తగిన చర్యలు తీసుకొని కారణంగా గత సంవత్సరం నుండి ఇదే తంతును కొనసాగిస్తున్నారనీ, దీని కారణంగా విశ్వవిద్యాలయంలో విద్యా వాతావరణం కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి క్రమంలోనే నిన్న రాత్రి సైతం మద్యం సేవించి అమాయకులైన ఇద్దరు మొదటి సంవత్సర విద్యార్థులను హాస్టల్ పరిసరాల్లోకి వచ్చి దాడి చేయడం జరిగిందని, వెంటనే విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేసిన కారణంగా వచ్చి నలుగురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డిటైనెడ్ అయి సైతం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోకి ప్రవేశించి గొడవలు సృష్టిస్తున్నందున వారి అడ్మిషన్లను సైతం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో కెపిహెచ్బీ సిఐ రాజశేఖర్ రెడ్డి ఉన్నత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన అనంతరం ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సుజయ్, గగన్, కౌశిక్, నితిన్, సాగర్ నాయక్, దుర్గాప్రసాద్ హేమంత్, బ్రహ్మం, సిద్దార్థ సాయికుమార్ రాథోడ్, అంజి, విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**మోమిన్ పేట్ మార్చి 7 (నవభూమి ప్రతినిధి)**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను ఎంఈఓ మల్లేశంతో కలిసి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి భోజనం మంచి తాగు నీటి వలననే సాధ్యమని విద్యార్థులకు మంచి భోజనం తో పాటు చదువు అందించాలనిసూచించారు విద్యార్థులు అధికారులు పాఠశాలలో కొన్ని సమస్యలు ఉన్నావని అధ్యక్షుల వారి దృష్టికి తెచ్చారు వెంటనే పాఠశాలలో సమస్యలు పరిష్కరించడానికి స్పీకర్ ప్రసాద్ కుమార్ సార్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యలు పరిష్కరిస్తాం అన్నారు అనంతరం భోజనాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు చక్కగా విద్యార్థులకు చదువు అధికారులను కోరారు .

## అలేఖ్య ఆధ్వర్యంలో ఉమెన్స్‌డే

**కుత్బుల్లాపూర్ - మార్చి 7:(నవభూమి ప్రతినిధి)**మూసాపేట్ పరిధిలో అభినందన్ గ్రాండ్ బాంక్వెట్ హాల్లో సాయి అలేఖ్య సంస్కృతిక సంఘ సేవ సంస్థ రెమిడీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు





## జనరిక్ ఔషధం ఉత్తమం.. అపోహలు వద్దు...

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా,మార్చి7,(నవభూమి న్యూస్):** జనరిక్ ఔషధం ఉత్తమం అపోహలు వద్దు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. జన్ ఔషధీ దివాస్ సందర్భంగా జమ్మిగడ్డ పీ.హెచ్.సి లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తక్కువ ధరకు జనరిక్ మందులు మెడికల్ షాప్ లో లభిస్తాయి అని ఆయన అన్నారు. ప్రతి ఏటా ఔషధీ దివస్ నీ జరుపుకోవడం అభినందనీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సుప్రియ, డాక్టర్ విజయ రాణి, లక్ష్మి నారాయణ, కాసం మైపాల్ రెడ్డి, కుమార్ స్వామి, సిసిఎస్ ఎంపల్లి పద్మా రెడ్డి, షేర్ మణమ్మ, కోడూరు మురళి పంతులు, రహీమ్, శోభా రెడ్డి, బేతాళ బాలరాజు, యాకయ్య, రాజిరెడ్డి, మాట్లగిరి, చిన్నారావు, సాంబశివారెడ్డి, తిరుమలయ్య, సత్తమ్మ, స్టాఫ్ నర్స్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దావఖానకు కుర్చీలు అందజేత

**రామగిరి మార్చి 07 నవభూమి:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య శుక్రవారం దావకాన సిబ్బంది, రోగుల సౌకర్యార్థం పల్లె దవాఖానకు కుర్చీలు అందజేశారు. ఈ కుర్చీలను అందించినందుకు గాను సర్పంచ్ కి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఎమ్ ఎల్ ఎచ్ పి. రూప, ఏ ఎన్ ఎం స్వరూప మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రాంరెడ్డినగర్‌లో అగ్నిప్రమాదం

- అగ్ని ప్రమాదంలో ప్రాణ నష్టం కాకపోవడంతో పోలీసులు, యాజమాన్యం ఉపిరి పీల్చుకున్నారు








**కుత్బుల్లాపూర్ - మార్చి 7:(నవభూమి ప్రతినిధి)**ఓ బిల్డింగ్ లో అల్యూమినియం డైస్ డెక్కన్స్ తయారుచేసే స్టోరేజ్ క్రూడ్ ఆయిల్ డ్రమ్ములలో చేలరేగిన మంటలు.. సకాలంలో స్పందించి ఫైర్ ఇంజన్స్ తో మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది.జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రాంరెడ్డి నగర్ లోని జగన్నాథ్ ఇండస్ట్రీస్ అల్యూమినియం మోండలింగ్ కంపెనీ లో ఒక్కసారిగా మంటలూ ఎగిసిపడ్డాయి.. దట్టమైన పొగలు రావడంతో పోలీసులకు ఫైర్ సిబ్బందికి స్థానికులు సమాచారం ఇచ్చారు..ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కంపెనీ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు జీడిమెట్ల పోలీసులు

## చందానగర్ రైల్వేస్టేషన్ చుట్టూ చెత్త కుప్పలు

- ప్రైవేట్ బస్సుల ఆక్రమణలతో పార్కింగ్ తిప్పలు
- తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న ప్రయాణీకులు
- జనసేన శేరిలింగంపల్లి ఇంచార్జ్ డా.మాధవ రెడ్డి





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 7:** చందానగర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు చెత్త చెదారంతో కంపు కొడుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ కొత్త మాధవరెడ్డి విమర్శించారు. "నమస్తే శేరిలింగంపల్లి" కార్యక్రమంలో భాగంగా 13వ రోజు శుక్రవారం డాక్టర్ మాధవ రెడ్డి చందానగర్ రైల్వే స్టేషన్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన నేత మాధవ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని, చందానగర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతం చెత్త కుప్పలతో నిండిపోయి దుర్గంధాన్ని వెదజల్లుతోందని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ అధ్వాన్నంగా ఉండడం వల్ల ప్రయాణికులు, పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపారు. రైల్వే స్టేషన్ పార్కింగ్ స్థలాన్ని ప్రైవేట్ స్కూళ్ల బస్సులు, ఇతర వాహనాలు ఆక్రమించడంతో ప్రయాణికులు వాహనాలను ఉంచడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి అధికారుల అసమర్థతతో అడ్డదిడ్డంగా నిర్మించిన రైల్వే అండర్ పాస్ వద్ద సరైన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో ఉదయం, సాయంత్రం తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు వెంటనే స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాసరావు, రాహుల్, రామాంజనేయులు, సాయి వెంకట్రావు, అడ్డాల భూలోకరావు, సురేష్, గొర్లి రాంబాబు, చవిడిశెట్టి శ్రీనివాసరావు, సాయికృష్ణారావు, భద్ర, జన సైనికులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వన్‌టైమ్ సెటిల్ మెంట్ 90 బకాయిలపై వడ్డీమాఫీ

- ఈ అవకాశాన్ని సద్వినియోగం పర్చుకోవాలి

**కుత్బుల్లాపూర్ - మార్చి 7:(నవభూమి ప్రతినిధి)**మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ - అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ - ప్రాపర్టీ ట్యాక్స్‌లో బకాయిలను క్లియర్ చేయడానికి ఆస్తి పన్ను వన్ టైమ్ స్కీమ్ - జీహెచ్ఎంసీ లో 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్నుపై 90 బకాయి వడ్డీ మాఫీ - ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్.చీశీ.109 07.03.2025 చదవండి:కమిషనర్, హైదరాబాద్ నుండి. ఉత్తరం నం.343227 2025 తేదీ: 04.03.2025.కమీషనర్, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ పైన చదివిన సూచనలో ఆస్తి పన్నుపై 90 పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేయడానికి "వన్ టైమ్ స్కీమ్" ని ప్రతిపాదించారు, పన్ను చెల్లింపుదారులు 2024-25 సంవత్సరం వరకు ఆస్తిపన్ను సూత్రాన్ని క్లియర్ చేస్తే 10 వడ్డీతో పాటు మొత్తం ఒక కాలవ్యవధిలో సేకరించిన మొత్తంలో "ఒక్కసారిగా సేకరించిన మొత్తం వడ్డీ" పథకం . ప్రభుత్వం, విషయాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాత, ఆస్తి పన్నుపై 90పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేయమని దీని ద్వారా ఆదేశించింది, పన్ను చెల్లింపుదారుడు 2024-25 సంవత్సరం వరకు ఆస్తి పన్ను బకాయిల సూత్రప్రాయ మొత్తాన్ని క్లియర్ చేస్తే, దానితో పాటు 10 వడ్డీతో కలిపి మొత్తంగా "హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్" కింద "అన్ని ఆస్తులకు సంబంధించి గొప్ప మొత్తంలో" ఈ పథకం అమల్లోకి రావడానికి ముందు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 మార్చి వరకు వడ్డీ/పెనాల్టీలతో సహా వారి మొత్తం ఆస్తి పన్ను బకాయిలను చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు సంబంధించి, బకాయిలపై 90 వడ్డీ/పెనాల్టీలు భవిష్యత్తు చెల్లింపులకు వ్యతిరేకంగా సర్దుబాటు చేయబడతాయి.. కమీషనర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ తదనుగుణంగా అవసరమైన తదుపరిచర్యతీసుకుంటారు.ఆదేశానుసారం మరియు తెలంగాణ గవర్నర్ పేరు మీద ఎం. దాన కిషోర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికమిషనర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్. ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి జారీ చేశారు.

# కామినేనిలో ఉచిత కంటి పరీక్షలు

## డాక్టర్ ఎం.నవ్య, కంటి వైద్య నిపుణురాలు



**ఎల్బీనగర్ ,మార్చి7,( నవభూమిన్యూస్):**-గత 15 రోజుల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గురునాథ్ పల్లిలో కంటిలో లోపాలను గుర్తించి వారికి కంటి పరీక్షలకు స్థానిక నివాసి బద్దుల యాదయ్య, పి ఆర్ ఓ,. మానవ సేవే మాధవ సేవ అనే కోణంలో తను ఉద్యోగ రీత్యా గత ముప్పై సంత్సరాలుగా కామినేని హాస్పిటల్‌లో విధులను నిర్వహిస్తూ ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్‌లో డాక్టర్ ఎం.నవ్య ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ ఎం.నవ్య మాట్లాడుతూ కళ్ళు మనిషికి చాల ప్రధానమైనవి అందాకారమైన జీవితం ఊహించడానికి కూడా సాహసించరు.. కళ్ళను మనం జాగ్రత్తగా కాపాడుకోవాలి.. కన్ను నిర్మాణంలో మూడు పొరలు ఉంటాయి. అవి ఒకటి బయిటి పొర( దృదస్తరం) మొదటి పొర,రెండు మధ్య పొర ( రక్త పటలం) దీనిలో అనేక రక్త నాళాలు ఉంటాయి,మూడు లోపలి పొర (నేత్ర పటలం) దీనినే కంటి లోని జ్ఞాన భాగం అంటారని వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్క ప్రభాకర్, ఏడుమేకల ఎట్టయ్య, ఏడుమేకల యాదమ్మ,తోట లక్ష్మమ్మ,తోట యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## ఓబిసి మోర్చా ఆర్ఆర్ డిస్టిక్ అర్బన్ సోషల్ మీడియా కన్వీనర్ అనురాధ బీబీనగర్

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనేదే నా ముఖ్య ఉద్దేశం



ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 7 3 2025 రోజున అనురాధ బీబీనగర్ మాట్లాడుతూ మన భారత మహిళలకు ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం ఉంది అన్ని రంగాలలో ముందుకు దూసుకెళుతున్నారు వారు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ముందడుగు వేస్తున్నారు ముఖ్యంగా బీజేపీ గవర్నమెంట్ లో ఒక మహిళ రాష్ట్రపతిగా హస్తిన ముఖ్యమంత్రి గా మహిళ ఆర్థిక శాఖ మంత్రి గా ఇస్రోలో మహిళలు ఎంతో కృషి చేస్తున్నారు గౌరవనీయులైన మోడీ ప్రభుత్వంలో మహిళలకు భద్రత పల్లెటూర్లలో మహిళలకు ఇబ్బందులు కలగకుండా టాయిలెట్లు ఇతర సేవా కార్యక్రమాల ను రూపొందించారు భారత మహిళా ఇప్పుడు మన దేశ సంస్కృతిని కాపాడుతుంది దేశాన్ని ఉన్నత స్థానంలో నిలబెడుతున్నారు ఒక గృహిణిగా తల్లిగా ఉద్యోగునిగా అన్ని పాత్రల ను వారు న్యాయాన్ని చేకూర్చి సమాజాన్ని గౌరవంగా అభివృద్ధి పథంలో నడిచే విధంగా భారతీయ మహిళలు కృషి చేస్తున్నారు జైహింద్ జై భారత్

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పరిగి,మార్చి 7 (నవభూమి )** వికారాబాద్ జిల్లా, దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద సీసీ రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి గ్రామం అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, డి శేఖర్ కే చందర్, గఫార్, ఇ గురుగౌడ్ పి వెంకటాయ గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ కుంట లింగప్ప గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో విద్యార్థినికి తీవ్ర గాయాలు

- రెయిన్ బో స్కూల్ యాజమాన్యంపై చర్యలు
- పరామర్శించిన పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 7:** విద్యార్థిని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన రెయిన్‌బో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అధికారులను పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదేశించారు. విద్యుదాఘాతంతో విద్యార్థి తీవ్రంగా గాయపడిన సంఘటన చందానగర్ ప్రాంతంలో జరిగింది. చందానగర్ లోని రెయిన్ బో స్కూల్లో 6వ తరగతి చదువుతున్న గౌరి స్నేహితురాలితో కలిసి ఆడుకుంటుండగా షటిల్ కాక్ విద్యుత్ తీగలపై పడింది. ఇనుప తీగ సహాయంతో కాక్ తీసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. షాక్ కు గురైన గౌరీని స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలియడంతో చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డితో కలిసి పిఏసి చైర్మన్ గాంధీ తల్లిదండ్రులను పరామర్శించి బాలిక ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జరిగిన ఘటన చాలా దురదృష్టకరమని, మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తామని, పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి సరైన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ కూతురిని స్కూల్ నుంచి బయటకు పంపించారని, వారం రోజుల క్రితం విద్యుత్ షాకు గురైన గౌరీ గురించి స్కూల్ యాజమాన్యం పట్టించుకోలేదని, పోలీసులు పిలిచినా రావడం లేదంటూ కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, చేతులతో పాటు కడుపుకు తీవ్ర గాయాలయ్యాయని వారం రోజులుగా ఐసీయూలో చికిత్స పొందుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రెయిన్బో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తమ పాపకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన జరిగిన రోజు ఉదయం స్కూల్ వ్యాన్ లోనే గౌరీ వెళ్ళిందని, సాయంత్రం వ్యాన్ చెడిపోయిందని నడుచుకుంటూ వెళ్ళమని స్కూల్ యాజమాన్యం ఒంటరిగానే పంపించి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాన్ పాడైన విషయాన్ని సైతం తమకు తెలియజేయకుండా పాపను ఒంటరిగా వెళ్ళమనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రెయిన్బో స్కూల్ ముందు కుటుంబసభ్యులతో ఆందోళన చేపట్టారు. పాపకు న్యాయం చేసే వరకు స్కూల్ యాజమాన్యంతో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఎల్లమయ్య, ఓ.వెంకటేష్, హన్మంత్, నరేందర్ బల్లా, యశ్వంత్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ తల్లిదండ్రులు కన్నకలలను సాకారం చేయాలి

- లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి
- తుర్కయంజాల్ లార్డ్స్ హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం
- ఆకట్టుకున్న నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు

**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 7 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థులు విద్యలో రాణించి ఉత్తమ భవిష్యత్తు పొంది తమ తల్లిదండ్రుల కన్న కలలను సాకారం చేయాలని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిలు సూచించారు. తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలోని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో వార్షికోత్సవ వేడుకలు రిథం 2025 శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో టీపీసీసీ సభ్యులు కొత్తకురుమ శివకుమార్, మాజీ కౌన్సిలర్ కొత్తకురుమ మంగమ్మ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లార్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యార్థులు క్రమశిక్షణ, సమయస్ఫూర్తిని అలవర్చు కోవాలని అన్నారు. జీవితంలో త్వరగా ఉన్నత స్థాయిల్లో స్థిర పడాలనుకునే విద్యార్థులు చదువులపై ధ్యాస పెంచాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తాము ఎంచుకున్న రంగంలో నిష్ణాతులు కావాలని సూచించారు. తల్లిదండ్రులకు లార్డ్స్ యాజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకం, వారి ప్రోత్సాహంతో అధ్యాపక బృందం అహర్నిశల కృషి, పిల్లల పట్టుదల తమ ఈ విజయానికి కారణాలని అన్నారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించే విషయాల్లో ముందు ఉంటామని తెలిపారు. ముందుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. సాంస్కృతిక ప్రదర్శనలు, పురస్కారాల విభాగాలు, ప్రేరణాత్మక ఉపన్యాసాలతో ఈ ఉత్సవాలు చైతన్యవంతంగా సాగాయి. పారంపర్య నృత్యాలు, దేశభక్తి గీతాలు, పర్యావరణ సంరక్షణపై స్కిట్లు, ఆధునిక నృత్యాలు ప్రేక్షకులను మైమరిపించాయి. విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో విశిష్ట సాధన చేసిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ఇంచార్జి వెంగల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# ఘనంగా కార్పొరేటర్ మాధవరం రోజాదేవి జన్మదిన వేడుకలు

### నాయశ్రీ ఫౌండేషన్ అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసిన రోజాదేవి, రంగారావులు





**కూకట్‌పల్లి, మార్చి 07, (నవభూమి ప్రతినిధి) :** వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు జన్మదిన వేడుకలు శుక్రవారం అనాధ పిల్లలతో, స్థానిక నాయకులు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి నివాసంలో నాయశ్రీ ఫౌండేషన్ సంబంధించిన అనాధ పిల్లలతో, స్థానిక నాయకులు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల మధ్య కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం నాయశ్రీ ఫౌండేషన్ వారికి ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తన జన్మదినము నాయశ్రీ ఫౌండేషన్ కి సంబంధించిన అనాధ పిల్లలతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఫౌండేషన్ వారు అనాధ పిల్లలను చేరదీసి దాతల సహకారంతో వాళ్ళని స్కూల్లో చేర్పించి చదివించి వాళ్ళ కుటుంబ సభ్యుల లాగా వాళ్లను చూసుకుంటున్నందుకు వారిని అభినందనలు తెలిపారు. దానిలో భాగంగా వారికి ఫ్యాన్లు అవసరం ఉన్నాయని చెప్పినందున వారికి ఫ్యాన్లను విరాళంగా ఇవ్వడం జరిగిందని అన్నారు.

# రేగళ్ల, పెద్దతండా గ్రామాలనుంచి సిపిఐలో చేరిన 50 కుటుంబాలు

- ఏజెన్సీ ప్రజల వెన్నంటి వుండేది కమ్యూనిస్టు పార్టీనే
- గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి జరుగుతోంది
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా







**కొత్తగూడెం మార్చి 7 నవభూమి ప్రతినిధి:** మండలపరిధిలోని రేగళ్ల, పెద్దతండా గ్రామాలకు చెందిన యాభై కుటుంబాలవారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సీపీలో చేరారు. వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోని అహ్వాహించిన అనంతరం ప్రాధమిక సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మారుమూల ఏజెన్సీ గ్రామాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించి అభివృద్ధి పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికె వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో అంతర్గ రోడ్లు, గ్రామీణ ప్రధాన రహదారులు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారని, పెండింగులో వున్నపనులకు త్వరలో మంజూరి లభిస్తుందని తెలిపారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు ప్రారంబించాలని కూనంనేని అధికారులను ఆదేశించారని తెలిపారు. కొత్తగూడెం జిల్లాలోని గిరిజనులకు అండగా ఉండి వారిపక్షాన అనేక పోరాటాలు నిర్వహించింది కమ్యూనిస్టు పార్టీనేనని, గిరిజనుల సాగులో ప్రతి ఎకరాకు హక్కులు కల్పించడమే లక్ష్యంగా పోరాడి హక్కును సాధించి పెట్టామన్నారు. ఇండ్లు లేని పేదలకు పక్కాగృహాలు, అర్హులైన ప్రతి కుంటుంబానికి ప్రభుత్వ సంక్షేప పథకాలు అందేవరకు కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందన్నారు. పార్టీలో చేరినవారిలో బరపటి రాంబాబు, ముక్కెర రమేష్, ముక్కెర రాంప్రసాద్, తూనెం సతీష్, రామగిరి గోపి, నన్య, మహంకాళి సందీప్, బాలిన రాజు, మాడెం బాలకృష్ణ, బానోత్ కిషన్, ధారావత్ మంగ్య,భానోత్ విఠల్, ధారావత్ శివ, భూక్యా వీరన్న, భూక్యా వెంకటేష్, గంగరబోయిన వీరబాబు, సిక్కుల సాగర్, మేకల వెంకటేష్,భానోత్ నాగరాజు, భానోత్ గణేష్, భానోత్ దేవా, మేకల ప్రభయ్య,బానోత్ శత్రు, మేకల రాజబాబు,మేకల ఎల్లయ్య,పెద్ద బొమ్మ ప్రసాద్, లకావత్ మురళి, భుక్యా సుమన్, భూక్య రామదాస్, బుక్యా కిషన్, భూక్య రమేష్, నూనవత్ నర్సింగ్ తదితరులున్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి, కంటెం శ్రీనివాస్, మిర్యాల రాము, ఎర్రయ్య, దేవరగట్ల రాంబాబు, మాడెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ రోజాదేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు





**కూకట్ పల్లి, మార్చి 07, (నవభూమి ప్రతినిధి) :** వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి జన్మదినం సందర్భంగా శుక్రవారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆమెను కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. స్వీటు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు 100 సంవత్సరాలు జరుపుకోవాలని రోజా దేవిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామచంద్ర రావు, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి. ప్రసాద్, సూర్యనారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు అండగా ఉంటాం

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్





**చర్ల మార్చి 7 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు. ఎస్పీ తో పాటు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ కూడా పాల్గొన్నారు. మూడు రోజులు పాటు జరిగిన ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన ఏజెన్సీ గ్రామాల నుండి వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో మొత్తం 56 టీమ్ లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉత్కంఠ భరితంగా సుందరయ్య కాలనీ, పెద్ద ఉట్లపల్లి జట్ల మధ్య సాగిన మ్యాచ్ ను ఆసక్తితో తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈప్రాంతానికి, జిల్లాకి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రధానంగా విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలను ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు అందేలా కృషి చేస్తూ వారికి మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున అనేకకార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొని విజేతలుగా నిలిచిన జట్లకు అభినందనలు తెలియజేసారు. ఏజెన్సీ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తి, మక్కువ ఉన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు పోలీసులు శాఖ తరపున ఏర్పాటు చేస్తున్న ఇలాంటి క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ–చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువకులు అధిక సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొనడం చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయారని అన్నారు.జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అండగా ఉంటుందని, నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ఎలాంటి సహాయ సహకారాలు అందించొద్దని సూచించారు. అనంతరం ఈ పోటీలలో మొదటి బహుమతిని గెలుచుకున్న చీమలపాడు, రెండవ బహుమతిని గెలుచుకున్న సుందరయ్య కాలనీ, మూడవ బహుమతిని గెలుచుకున్న పెదుట్లపల్లి, నాల్గవ బహుమతిని గెలుచుకున్న మామిడిగూడెం జట్లకు జిల్లా ఎస్పీ తమ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ వాలీబాల్ పోటీలను ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన చర్ల పోలీసులను మరియు సహకరించిన పీడి, పిఈటి లకు ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్, చర్ల సిఐ రాజువర్మ ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ తదితరులు పాల్గొన్నారు.